JAYABHERIDAILY.COM

ప్రభాత

# జయభేరి

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి । సోమవారం 05-01-2026

Medchal - Malkajgiri । Monday 05-01-2026

Follow: jayabherinews

సంపుటి : 02 । సంచిక : 220

పేజీలు : 8 । వెల : 5

Vol. 02 । Issue 220 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?

సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?

మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!

ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..

డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...

"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889

call me

jayabheripaper@gmail.com



## ట్రంప్ దూకుడుతో మళ్లీ దడదడ..

✦ వెనిజులా తర్వాత మీ వంతే అంటున్న ట్రంప్..




✍ జయభేరి, న్యూఢిల్లీ:

వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురోను అమెరికా సైన్యం బంధించిన తర్వాత పరిణామాలు.. అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఇంతటి ఆగకుండా ఇప్పుడు మిగిలిన ప్రత్యర్థి దేశాలకు కూడా డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ప్రధానంగా లాటిన్ అమెరికా దేశాలైన క్యూబా, మెక్సికో, కొలంబియా దేశాలకు సీరియస్ వార్నింగ్ ఇవ్వడం మరింత హీట్ పెంచుతోంది. మెక్సికో, క్యూబా, కొలంబియా డ్రగ్స్‌ను తయారు చేస్తూ.. అక్రమంగా అమెరికాలోకి సరఫరా చేస్తున్నాయని ట్రంప్ ఆరోపించారు. అంతేకాదు.. అనేక ముఠాలకు కూడా ఈ దేశాలు ఆశ్రయమిస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా.. పద్ధతి మార్చుకోకపోతే.. తర్వాత.. వెనిజులా పరిస్థితే ఎదుర్కోవాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. డ్రగ్స్‌కు అడ్డుకట్ట వేయడంలో భాగంగా.. ఆయా దేశాల్లోని డ్రగ్స్ ఉత్పత్తి ల్యాబ్స్‌పైనా దాడులు చేయడం గ్యారెంటీ అని ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

...మిగతాది 2 లో

## వంశపారంపర్య రాజకీయాలను అంతం



✍ జయభేరి, న్యూఢిల్లీ:

కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమిళనాడు డీఎంకే పాలనపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు పర్యటనలో భాగంగా అమిత్ షా ఆదివారం పుదుక్కోట్టైలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా డీఎంకే ప్రభుత్వంపై దాడి చేసిన ఆయన, ఒక సంచలన వ్యాఖ్యలు చేశారు. 2026 ఏప్రిల్‌లో తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన స్పష్టం చేశారు. డీఎంకే (ద్రవిడ మున్నేట్ర కజగం) ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని అమిత్ షా అన్నారు. భారతదేశంలో ఎక్కడైనా అత్యంత అవినీతి ప్రభుత్వం ఉంటే, దురదృష్టవశాత్తు అది తమిళనాడులోనే ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ - ఏఐఏడీఎంకే సహా మిత్రపక్షాలతో బలమైన కూటమిని ఏర్పాటు చేయబోతోందని అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ - డీఎంకేలకు తుది పోరాటం ఇవ్వడానికి మా కూటమి సిద్ధంగా ఉంది. స్టాలిన్ ప్రభుత్వంతో ప్రజలు కూడా విసుగు చెందారు. తమిళనాడు ప్రజలు డీఎంకే ప్రభుత్వాన్ని మార్చాలని నిర్ణయించుకున్నారు. 2026 ఏప్రిల్‌లో తమిళనాడులో ఒక పెద్ద మార్పు జరగబోతోంది అని అమిత్ షా స్పష్టం చేశారు.

...మిగతాది 2 లో

## నీటి పంపకాలపై త్వరలో స్పష్టత

✦ సీఎం చంద్రబాబు



✍ జయభేరి, విజయవాడ, జనవరి 4:

నీటి పంపకాల అంశానికి సంబంధించి అన్ని విషయాలను త్వరలోనే ప్రజలకు తెలియజేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసి, వివరంగా మాట్లాడుతామని ఆయన స్పష్టం చేశారు. నీటి వనరుల నిర్వహణలో రాష్ట్ర ప్రయోజనాలే ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. నీటి పంపకాల (లిఫ్ట్ ఇరిగేషన్) అంశంపై త్వరలో పూర్తి వివరాలు తెలియజేస్తామని చంద్రబాబు చెప్పారు. ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

...మిగతాది 2 లో



రైతు భరోసా పథకంపై రేవంత్ సర్కార్ షాకింగ్ డిసిషన్ తీసుకుంది. ఈ పథకం నిబంధనల్లో మార్పులు చేస్తోంది. అర్హులైన రైతులకు మాత్రమే డబ్బులు అందాలనే ఉద్దేశంతో మార్పులు చేస్తోంది. అందులో భాగంగా సాగు చేస్తున్న భూములకు మాత్రమే ఇవ్వనుండగా.. ఇందుకోసం శాటిలైట్ సర్వే నిర్వహిస్తోంది.

# రైతుల అకౌంట్లోకి రైతు భరోసా..

✦ త్వరలో రైతుల అకౌంట్లోకి రైతు భరోసా..

✦ రైతులకు కానుక ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ రెడీ

✦ పండుగలోపే రైతు భరోసా డబ్బులు విడుదల

✦ ఎకరానికి రూ.6 వేల చొప్పున జమ

✍ జయభేరి, హైదరాబాద్ :

త్వరలో సంక్రాంతి పండుగ వస్తుండటంతో.. రైతులకు కానుక ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది. పండుగలోపే రైతు భరోసా డబ్బులు విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. యాసంగి సీజన్ కోసం పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ.6 వేల చొప్పున జమ చేయనున్నారు. దీంతో రైతు భరోసా డబ్బులు ఎప్పుడు అకౌంట్లో పడతాయా? అని రైతులందరూ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే యాసంగి సాగు రాష్ట్రంలో మొదలుకావడంతో పెట్టుబడి సాయం ఎప్పుడు అందుతుందా? అని రైతులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ఎట్టకేలకు సంక్రాంతికి ముందే జమ చేస్తామని ప్రకటించడంతో రైతుల్లో ఆనందం రెట్టింపయింది. అయితే ఈ సారి రైతు భరోసా మరి కొంతమందికి కట్ కానుంది. కేవలం పంట సాగు చేస్తున్న భూములకే మాత్రమే రైతు భరోసా ఇవ్వనున్నారు. పంట సాగవుతున్న భూములను గుర్తించేందుకు తెలంగాణ ప్రభుత్వం సింథటిక్ ఎపర్చర్ రాడార్ శాటిలైట్ టెక్నాలజీ ఉపయోగించుకుంటోంది. దీని ఆధారంగా శాటిలైట్ సర్వే నిర్వహించి పంట సాగువుతున్న భూములను గుర్తిస్తోంది. అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ సర్వే జరుగుతోంది. త్వరలోనే ఈ సర్వే పూర్తి కానుండగా.. ప్రస్తుతం పంట సాగు చేస్తున్న భూముల యజమానులకు మాత్రమే రైతు భరోసా అందించనుంది. సాగులో లేని భూములను గుర్తించి అనర్హులుగా తేల్చి తొలగించనున్నారు. త్వరలో సర్వే రిపోర్ట్ ప్రభుత్వానికి అందనుండగా.. అనర్హులను పథకం నుంచి తొలగించనున్నారు. తాజా సమాచారం ప్రకారం 65 లక్షల మంది రైతులు రైతు భరోసా పథకానికి అర్హులుగా ప్రభుత్వం గుర్తించినట్లు తెలుస్తోంది. వీరికి నిధులు అందించాలంటే రూ.9 వేల కోట్ల అవసరమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే వీటిని విడుదల చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే ఈ సారి ప్రభుత్వం పక్కాగా వెళుతుండటంతో అనర్హుల సంఖ్య పెరిగే అవకాశముంది



## సంక్రాంతికి ఊరెళ్తున్నారా..?

✦ హైదరాబాద్ వాసులకు సీపీ సజ్జనర్ ప్రత్యేక విజ్ఞప్తి

✍ జయభేరి, హైదరాబాద్ :

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సొంతూళ్లకు వెళ్లే నగరవాసులకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ కీలక సూచనలు చేశారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు బయటికెళ్లే వారు.. వెళ్లే ముందు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విటర్) వేదికగా నగరవాసులను అప్రమత్తం చేశారు. పండుగ వేళ చాలామంది కుటుంబ సమేతంగా ఊర్లకు వెళ్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశముందని సీపీ పేర్కొన్నారు. ప్రయాణానికి ముందే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లోగానీ, బీట్

...మిగతాది 2 లో

## రేవంత్ లక్ష్యంగా కేటీఆర్, హరీష్ లెక్కలతో సహా..!

✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాజకీయాలు నదీ జలాల చుట్టూ తిరుగుతున్నాయి. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం గతం లో కేసీఆర్ హయాంలో జరిగిన నీటి ఒప్పందాలు.. నిర్ణయాలు.. తమ ఆలోచనల గురించి వివరంగా చెప్పుకొచ్చింది. ముఖ్యమంత్రి సైతం తనకు తెలంగాణ తొలి ప్రాధాన్యతగా స్పష్టం చేసారు. ఏపీ ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఆపివేయటం పైన చేసిన వ్యాఖ్యలను ఆ ప్రభుత్వం ఖండించింది. కాగా, బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఇదే అంశంలో సీఎం రేవంత్ లక్ష్యంగా కీలక వ్యాఖ్యలు చేసారు. అసెంబ్లీలో ప్రభుత్వం నదీ జలాల గురించి వివరణ ఇస్తే.. తెలంగాణ భవనలో 'నదీ జనాలుకాంగ్రెస్ ద్రోహాలు' అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మాజీ



మంత్రి కేటీఆర్ ఈ అంశంలో కీలక వ్యాఖ్యలు చేసారు. చరిత్రలో ఎన్నో చూశామని.. కానీ చెక్‌డ్యామ్‌లను పేల్చే ఇలాంటి చెత్త ప్రభుత్వం భారతదేశంలోని ఇంకెక్కడా కానీ ఉండదని మండిపడ్డారు. కరువు నేలల్లో సిరులు

...మిగతాది 2 లో



## ఇక నుంచి వీరికీ ఉచిత విద్యుత్ అమలు

✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం మరో తీపి కబురు ప్రకటించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం గృహజ్యోతి పథకం అమలు చేస్తోంది. కాగా, ఈ పథకం ఇప్పుడు మరింత మందికి విస్తరించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా స్పష్టత ఇచ్చింది. అర్హత కలిగిన వారికి దరఖాస్తుకు అవకాశం కల్పించింది. విధి విధానాలను వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అప్డేట్

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## రేవంత్ లక్ష్యంగా కేటీఆర్, హరీష్

పండించి మరణ మృదంగాలు మోగిన చోట జీవకళ తెచ్చిన పరిపాలకుడు.. అవమానాలు భరించి ఆకలి బాధలు కేసీఆర్ మాయం చేసారని చెప్పకొచ్చారు. తుబంధు కేసీఆర్ గురించి రేవంత్ అనరాని మాటలు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కేసీఆర్‌ను తిడుతున్న వారిని ఎన్నిసార్లు ఉరితీయాలని ప్రశ్నించారు. 420 హామీలిచ్చి ఎగవేసిన పార్టీని 420 సార్లు ఉరితీయాలని వ్యాఖ్యానించారు.రేవంత్ కి బేసిన్లు, బేసిక్స్ తెలియదని కేటీఆర్ ఎద్దేవా చేసారు. మాజీ మంత్రి హరీష్ సైతం ఘాటు వ్యాఖ్యలు చేసారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పీపీటీ ద్వారా చెప్పినవన్నీ అబద్ధాలే చెప్పారని మండిపడ్డారు. నాడు తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రాతో కలిపి మరణశాసనం రాసిందే కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. నాడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రాతో కలుపడం ఒక తప్పని, కలిపినా నాడు ఫజల్ అలీ కమిషన్ రద్దు చేయవద్దు అని చెప్పిన ప్రాజెక్టులను రద్దు చేయడం మరో తప్పని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణను ఆంధ్రాతో కలిపిన అనంతరం ఈ ప్రాంతానికి మేలు చేసే ప్రాజెక్టులను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేసి మరణశాసనం రాసిందని ఆయన మండిపడ్డారు. శాసనసభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలను హరీష్ తప్పు బట్టారు. తెలంగాణను అన్నపూర్ణగా మలిచిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని చెప్పుకొచ్చారు.

## ఇక నుంచి వీరికీ ఉచిత విద్యుత్

ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తరువాత అమల్లోకి తెచ్చిన గృహజ్యోతి పథకాన్ని అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీ వేదికగా స్పష్టత ఇచ్చారు. ఈ పథకం కింద ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను పేదలకు అందిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గృహజ్యోతి పథకం క్రింద 52.82 లక్షల మంది లబ్ది పొందుతుండగా.. ఇప్పటివరకు రూ.3,593 కోట్లు వీరి విద్యుత్ బిల్లుల కోసం ప్రభుత్వం ఖర్చు చేసినట్లు వెల్లడించారు. 200 యూనిట్ల వరకు కరెంట్ వినియోగించేవారికి మాత్రమే ఈ పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం.. అంతకుమించి వాడితే మాత్రం ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేసింది. Also Read రైతులకు ప్రభుత్వం తీపి కబురు, సంక్రాంతి కంటే ముందే ఖాతాల్లో నిధులు జమ..!! కాగా, ప్రభుత్వం ప్రతీ బీపీఎల్ కుటుంబానికి ఈ పథకం అమలు చేస్తుందని వెల్లడించారు. ఇందు కోసం రేషన్ కార్డు తప్పనిసరి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసింది. దీంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేసింది. కొత్తగా రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు పొందివారు ఉచిత విద్యుత్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు 200 యూనిట్లలోపు కరెంట్ వాడితే గృహజ్యోతి పథకం వర్తిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీ వేదికగా క్లారిటీ ఇచ్చారు. 200 యూనిట్లకు మంచి 10 నుంచి 15 యూనిట్ల ఎక్కువగా వాడితే మొత్తం యూనిట్లకు బిల్లులు వసూలు చేస్తున్నారని, వీరిని గృహజ్యోతి స్కీమ్ నుంచి తొలగిస్తున్నారని పలువురు ఎమ్మెల్యేలు భట్టి దృష్టికి తీసుకెళ్లారు. వారికి కూడా పథకం వర్తింపచేయాలని కోరారు. కొత్తగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా..?

ఆఫీసర్‌కు గానీ సమాచారం ఇస్తే.. పెట్రోలింగ్‌లో భాగంగా సిబ్బంది ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతారని తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదని సీపీ సజ్జనార్ ప్రజలకు హితవు పలికారు. వాటిని బ్యాంకు లాకర్లలో లేదా ఇతర సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవడం ఉత్తమమని సూచించారు. ఈ చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలను నివారించవచ్చని, తద్వారా పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చని పేర్కొన్నారు. ఆధునిక పోలీసింగ్ అంటే కేవలం నేరాలు జరిగిన తర్వాత స్పందించడం మాత్రమే కాదని, నేరాలను ముందుగానే నివారించడం కూడా అని ఆయన అభిప్రాయపడ్డారు. పండుగ సీజన్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు, మీ ఇళ్ల భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ఇందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. అత్యవసర సమయంలో వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని సీపీ సూచించారు.

## వంశపారంపర్య రాజకీయాలను అంతం

తమిళనాడులో మహిళల భద్రతకు ఎటువంటి హామీ లేదని హోంమంత్రి అమిత్ షా స్టాలిన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుత డీఎంకే ప్రభుత్వానికి ఒకే ఒక లక్ష్యం ఉంది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌ను రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా చేయడం, కానీ ఎన్డీఏ వారిని విజయం సాధించనివ్వదన్నారు అమిత్ షా. తమిళనాడులో వంశపారంపర్య రాజకీయాలను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. "తమిళనాడు ప్రజలకు చెప్పాలనుకుంటున్నాను. ఏప్రిల్‌లో ఇది నిజంగా కాబోతుంది" అని అమిత్ షా అన్నారు. తమిళ భాషకు సంబంధించి స్టాలిన్‌పై ఒక పెద్ద ఆరోపణ చేశారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. ఎంకే స్టాలిన్ పార్టీ ఇప్పుడు తమిళనాడులో ఎన్డీఏ తమిళ భాషకు వ్యతిరేకం అని ప్రచారం ప్రారంభించిందని అన్నారు. ఇది అబద్ధం.. భారతదేశంలోని ప్రతి భాషను ప్రేమిస్తాము. వాటిలో తమిళం కూడా ఒకటి. "ఈ రోజు తమిళనాడు ప్రజలకు చెప్పాలనుకుంటున్నాను, అభ్యర్థులు తమిళంలో ఐఏఎస్, ఐపీఎస్ పరీక్షలు రాయడానికి అనుమతించే ప్రక్రియను ప్రారంభించింది ప్రధానమంత్రి నరేంద్ర మోదీయే. ఎన్డీఏ ఈ భాషకు ఎప్పుడూ వ్యతిరేకం కాదు. స్టాలిన్ పార్టీ ఎన్డీఏకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తోంది" అని అమిత్ షా అన్నారు.

## నీటి పంపకాలపై త్వరలో స్పష్టత

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను తన విన్నపం మేరకు ఆపించినట్టు చెప్పిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు పనులు 2020లోనే ఎన్జీటీ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆగిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే సంబంధిత పనులు ఆగాయని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపకం వివాదం నేపథ్యంలో ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశమైంది. కాగా, రాష్ట్రంలో నీటి వనరుల నిర్వహణ, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతి (రాయలసీమ లిఫ్ట్, పట్టిసీమ వంటివి)కి సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టతనిచ్చే అవకాశం ఉంది. పోలవరం, వెలిగొండ వంటి మేజర్ ప్రాజెక్టులతో పాటు ఈ నీటి పంపకాలు ఏపీ రైతులకు కీలకం. చంద్రబాబు త్వరలో వివరణ ఇవ్వనుండడంతో ఈ అంశం మీద మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ట్రంప్ దూకుడుతో మళ్లీ దడదడ..

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సైతం డొనాల్డ్ ట్రంప్ రేంజ్‌లో రియాక్ట్ అయ్యారు. ఇతర దేశాల నుంచి అమెరికాకు సరఫరా అవుతున్న డ్రగ్స్‌ను కట్టడి చేయడమే అంతిమ లక్ష్యమన్నారు. ఈ విషయంలో వెనిజులా తర్వాత క్యూబా, కొలంబియా వంటి దేశాలపైనా ఫోకస్ పెట్టే అవకాశం ఉందని జేడీ వాన్స్ చెప్పడం ఆసక్తిగా మారింది. ఇంతలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రోను బహిరంగంగా బెదిరించారు. ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ, "అతను కొకైన్ తయారు చేసి అమెరికాకు పంపుతున్నాడు, కాబట్టి అతను జాగ్రత్తగా ఉండాలి" అని అన్నారు. తన సన్నిహిత మిత్రదేశాలలో ఒకరైన మదురో పేరు చెప్పకుండానే, పెట్రో వాషింగ్టన్ చర్యను లాటిన్ అమెరికా "సార్వభౌమాధికారంపై దాడి" అని అభివర్ణించారు. అయితే ఇది మానవతా సంక్షోభానికి దారితీస్తుందని కొలంబియా అధ్యక్షుడు అభిప్రాయపడ్డారు. కరేబియన్‌లో మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఓడలను ఎదుర్కోవడానికి ట్రంప్ సైనిక మోహరింపును గుస్తావో పెట్రో తీవ్రంగా విమర్శించారు. తన మాదకద్రవ్యాల వ్యతిరేక వ్యూహంలో భాగంగా కొలంబియాలోని మాదకద్రవ్యాల ఉత్పత్తి ప్రయోగశాలలపై దాడి చేయడాన్ని తాను తోసిపుచ్చబోనని ట్రంప్ ఇటీవల ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడి ఈ ప్రకటనను దండయాత్ర ముప్పుగా పెట్రో ఖండించారు. ఇదిలావుంటే, అమెరికా తదుపరి లక్ష్యం క్యూబా కావచ్చునని యూఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో సూచనప్రాయంగా చెప్పారు. వెనిజులా, క్యూబా రెండింటి గురించి చాలా కాలంగా ఆందోళన చెందుతున్న రూబియో, "నేను హవానాలో నివసిస్తూ ప్రభుత్వంలో ఉంటే, కనీసం కొంచెం అయినా ఆందోళన చెందుతాను" అని అన్నారు.

# కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్...

**అగ్రరాజ్యం అమెరికా విదేశీ ఉద్యోగులను తగ్గిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా వెళ్లాలని భావిస్తున్న ప్రయాణికులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చేలా టూరిస్ట్ వీసా ఫీజులను యూఎస్ భారీగా పెంచింది అన్న వార్తలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయి. ఈ నిర్ణయంతో ముఖ్యంగా భారతీయులు, విద్యార్థులు, పర్యాటకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక విదేశీ ఉద్యోగులపై కక్ష గట్టాడు. ముఖ్యంగా భారతీయులను వెళ్లగొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.**

నూతన సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ మార్పులు అమల్లోకి తీసుకువచ్చినట్లు చెప్తున్నారు. దీని ప్రకారం ఇప్పటివరకు 17 వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లిస్తే, ఇకపై 40వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లించాలి. కానీ ఇందులో కొంత ఉపశమనం ఇచ్చే వార్త కూడా యూఎస్ ప్రభుత్వం చెప్పింది, ఎవరైతే యూఎస్ వెళ్లి తిరిగి చెప్పిన సమయంలోనే తిరిగి వస్తారో వారికి వీసా ఇంటిగ్రిటీ ఫీజుగా వసూలు చేసే 250 డాలర్లు తిరిగి ఇస్తారని చెప్తున్నారు.అయితే యూఎస్ తాజా నిర్ణయం అయిన వీసా ఫీజుల పెంపుతో విదేశీ ప్రయాణ ఖర్చులు మరింత పెరిగే అవకాశముంది. ఇప్పటికే విమాన టికెట్లు, హోటల్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో తాజా నిర్ణయం ప్రయాణికులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. ముఖ్యంగా అమెరికాకు టూరిజం, బిజినెస్, కుటుంబ సభ్యుల సందర్శన కోసం వెళ్లే వారికి ఈ నిర్ణయం ఇబ్బందికరంగా మారింది. డాలర్ డ్రీమ్స్! అమెరికాలో ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న పరిస్థితులు.. భారతీయ మిడిల్ క్లాస్ ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ విషయం అందరూ పదేపదే చర్చించుకుంటున్నారు. అయితే.. ఎందుకు ఆందోళన చెందాలి? అనేది ముందుగా మనం ఆలోచించాలి. అమెరికాలో ఉద్యోగాలు ఇక తగ్గిపోతాయనే భయం, అమెరికాకు చేసే ఎగుమతులు మందగిస్తాయనే భయం.. మిగిలిన యావత్ ప్రపంచాన్ని కూడా ఆందోళనకు గురిచేస్తుండవచ్చు. కానీ కొంచెం లోతుగా, భిన్నంగా ఆలోచిస్తే ఇవన్నీ కూడా అర్థం లేని భయాలే అనిపిస్తుంది. అధిక సంపాదన, అధిక లాభాలు.. ఇలా 'అధిక' అనే పదాన్ని పట్టించుకోకపోతే గనుక.. ఇక ఎవ్వరికీ ఏ చింతా లేదు. నిజానికి ఈ భయాలు మనం పరాధీనులుగా మారిపోతున్నామా అనే అనుమానాన్ని మనకు కలిగిస్తున్నాయి. అమెరికాలో చదువులకోసం లక్షలు కాదు కదా.. కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టడానికి మిడిల్ క్లాస్ కూడా సిద్ధమవుతున్నారు. అందరిలోనూ ఇప్పుడు ఆందోళనే.అమెరికాలో పై చదువుల కోసం వెళ్లేవారు నిజంగానే చదువు మీద శ్రద్ధతో వెళుతున్నారా? 'భారత దేశంలో దొరకని నాణ్యమైన విద్య నేర్చు



కోవచ్చు' అనే నమ్మకంతో వెళుతున్న వారు ఎందరు? కనీసం ఒక్క శాతం అయినా కేవలం ఇక్కడ నేర్చిన విద్యను మరింత మెరుగుపరుచుకోవడానికి మాత్రమే అమెరికాకు వెళ్లి రావాలని అనుకునే వాళ్ళు ఉన్నారా? ఈ ప్రశ్నలకు ఉన్నారని జవాబు చెప్పడం చాలా కష్టం. అమెరికా చదువుల కోసం వెళుతున్న వారిని కదలిస్తే.. అక్కడి డాలర్ల సంపాదన గురించి.. ఇక్కడకు అక్కడకు సంపాదనలో ఉండే తేడా గురించిన ఆశ కనిపిస్తున్నదే తప్ప.. అక్కడి చదువులు తమను ఎంత పదును పెడుతున్నాయనే చర్చ ఎప్పటికీ ఉండదు.అమెరికాలో చదువుకోవడానికి వెళుతున్న విద్యార్థులు కూడా అన్ని రకాల నిబంధనలను అతిక్రమించి.. చిరుద్యోగాలు, కూలిపనులు చేసుకుంటూ డాలర్లు సంపాదించడానికి వెళ్లిన తొలిరోజునుంచి దృష్టి పెడుతుండడాన్ని కూడా మనం గమనించాలి. ట్రంప్ సుంకాలు విధించినప్పటినుంచి భారత్ నుంచి ప్రధానంగా ఫార్మా, ఆక్వా తదితర రంగాలు ప్రభావితం అవుతాయని అంతా అంచనా వేస్తూ వచ్చారు. ఈ రంగాలు దెబ్బతింటాయని, ఎగుమతులు తగ్గుతాయని, ఆ పరిశ్రమల మీద ఆధారపడిన వేలమంది జీవితాలు గందరగోళంలో పడతాయని రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తూ వస్తున్నాయి. అయితే ఈ రంగాలతో సంబంధం లేని, అమెరికా పరిణామాలతో సంబంధంలేని సగటు భారతీయుల వాదన మరోరకంగా వినిపిస్తూ ఉంటుంది.ఆక్వారంగమే తీసుకుందాం. అమెరికా ఎగుమతుల పుణ్యమాని.. వేల ఎకరాల సారవంతమైన పంట భూములు చేపల, రొయ్యల చెరువులుగా మారిపోయాయి. దీని వల్ల.. భూసారం దెబ్బతింటోంది. పర్యావరణానికి అనన్యమైన హాని జరుగుతోంది. భూగర్భజలాలు కూడా నాశనం అవుతున్నాయి. రకరకాల కాలుష్యాలు పెరుగుతున్నాయి. ఇదంతా పర్యావరణ వేత్తలు ఆక్వారంగం విశ్వరూపం గురించి వెలిబుచ్చే ఆవేదనలు. అదేసమయంలో సగటు వ్యక్తుల వాదన ఇంకోటి కూడా ఉంది. మన ఆక్వా ఉత్పత్తుల్లో అత్యంత నాణ్యమైన రొయ్యలను భారతీయ మార్కెట్ కు అస్సలు అందుబాటులో ఉంచకుండా పూర్తిగా ఎగుమతులు చేసేస్తున్నారనేది ఒక వాదన. ఇక్కడి నేలలను నిస్సారం చేస్తున్నారు.. ఇక్కడి వనరులను వాడుకుంటున్నారు. ఇక్కడి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు. అంతా కలిపి వాటిని తినే భాగ్యం మాత్రం విదేశాలకే ఉండాలన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.. అని వారు వాదిస్తున్నారఇప్పుడు ఈ సుంకాలు ఆక్వా పరిశ్రమ మీద ప్రభావం చూపిస్తే.. ఆ రంగం తక్కువ నష్టాలతో బయటపడడానికి వేరే ప్రత్యామ్నాయమే లేదా? అనేది ప్రధానంగా ఆలోచించాల్సిన సంగతి. ఇతర దేశాలకు ఎగుమతులు చేసుకుంటే మాత్రమే అధిక లాభాలు దక్కుతాయా? భారతీయ మార్కెట్ ఎప్పటికీ.. తమ నాణ్యమైన రొయ్యలను కొనుగోలు చేసే శక్తితో లేదని వారు అనుకుంటున్నారా? అనేవన్నీ కూడా చర్చకు రావాల్సిన అంశాలే. ఏదిఏమైనప్పటికీ మోడీ చెప్పిన మాట నిజం. ఇతరులమీద ఆధారపడడం అనేదే మనకు అసలైన శత్రువు. రొయ్యల పరిశ్రమకు సంబంధించిన వారు కూడా స్వదేశీ మార్కెట్ ద్వారానే గరిష్ఠమైన లాభాలు సంపాదించుకోవడం ఎలాగో అన్వేషించగలిగిన నాడు.. ట్రంప్ కాదు కదా.. అంతకంటె బలమైన, అంతకంటె క్రూరమైన ప్రపంచ పాలకుడు మరొకడు అవతరించినా కూడా.. మనల్ని ఎలాంటి ఒత్తిడికి గురిచేయలేడు అనేది వాస్తవం. కొంచెం పచ్చిగా చెప్పుకోవాలంటే.. అక్కడ ఎమ్మెస్ డిగ్రీ చేయడం అనేది.. అక్కడ ఉద్యోగం దొరకబుచ్చుకోవడం కోసం ఒక సాకు మాత్రమే. ప్రధాన లక్ష్యం.. సంపాదనే. ఆ క్లారిటీ అందరికీ ఉన్నది గనుకనే.. తొలినాటినుంచి సంపాదన మీద దృష్టిపెడుతూ వస్తున్నారు.ఈ క్రమంలో హెచ్-1బీ వీసా నిబంధనలు కఠినతరం చేశారు. వీసా ఫీజు రూ.లక్ష డాలర్లకు పెంచారు. తాజాగా వీసా కేటాయింపు ప్రక్రియలో ర్యాండమ్ లాటరీ వ్యవస్థను మార్చి, వేతనం, నైపుణ్యాల ఆధారంగా జారీ చేయాలని నిర్ణయించారు. ఈ మార్పులు ఫెడరల్ రిజిస్టర్‌లో ప్రచురితమయ్యాయి. 2027 ఆర్థిక సంవత్సరం క్యాప్ రిజిస్ట్రేషన్ నుంచి అమలవుతాయి. ఇకపై అధిక వేతనాలు పొందే నిపుణులకు ఎంపిక అవకాశాలు గణనీయంగా పెరుగుతాయిఅమెరికా కార్మిక శాఖ, హెచ్-1బీ ఉద్యోగుల వేతనాలను నాలుగు లెవల్స్‌గా వర్గీకరించింది.ఎంట్రీ-లెవల్ వర్కర్లు - ర్యాండమ్ లాటరీలో ఒక్కసారి మాత్రమే పాల్గొంటారు (ఛాన్స్ 15% తగ్గుతుంది)మధ్యస్థ నైపుణ్యం - రెండుసార్లు ఎంపిక అవకాశం (31% ఛాన్స్).అధిక నైపుణ్యం - మూడు సార్లు ప్రవేశం (46% అవకాశం).అత్యధిక వేతనం - నలుసార్లు లాటరీలో పాల్గొనవచ్చు (61% ఎంపిక ఛాన్స్).హెచ్-1బీ/హెచ్-4 అపాయింట్‌మెంట్ ఆలస్యాలతో భారతీయ వలసదారులు ఇబ్బంది పడుతున్నారు. చట్ట ఉల్లంఘనలకు క్రిమినల్ కేసులు, జరిమానాలు విధిస్తామని హెచ్చరించింది. ట్రంప్ పరిపాలన అక్రమ వలసలను అరికట్టి, సరిహద్దులు, పౌరుల భద్రతకు కట్టుబడి ఉందని స్పష్టం చేసింది.

# మున్సిపల్స్ లో కాంగ్రెస్ పాచికలు



**జయభేరి, హైదరాబాద్, జనవరి 4 :**

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ దుమ్మురేపింది. కనివిని ఎరుగని స్థాయిలో స్థానాలను సంపాదించి సరికొత్త రికార్డు సృష్టించింది. వాస్తవానికి గులాబీ పార్టీ గట్టి పోటీ ఇస్తుంది అనుకున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి కనిపించలేదు. సొంత మీడియాలో డబ్బాలు కొట్టుకున్నప్పటికీ.. గులాబీ పార్టీ చెప్పుకునే స్థాయిలో మాత్రమే స్థానాలను సంపాదించుకుంది. పార్లమెంటు ఎన్నికల్లో 0 స్థానాలకు పరిమితమైన ఆ పార్టీ.. పంచాయతీ ఎన్నికల్లో కాస్త బెటర్ పెర్ఫార్మన్స్ కనపరిచింది.పంచాయతీ ఎన్నికల్లో సాధించిన ఉత్సాహం నేపథ్యంలో.. ఇప్పుడు ప్రభుత్వం పురపాలక ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

రాష్ట్రంలో మొత్తం 117 మున్సిపాలిటీలు.. ఆరు కార్పొరేషన్లలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి ఐదున మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అన్ని పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. పదవ తేదీన వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రదర్శించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,996 వార్డుల ఓటర్ల జాబితా ఎన్నికల సంఘానికి చేరుకుంది. అంతేకాదు మంగళవారం మున్సిపాలిటీల వారిగా పోలీస్ స్టేషన్ల పేర్లను కూడా ప్రకటించింది. జనవరి 1న వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రకటించి.. ఆ తర్వాత అభ్యంతరాలు స్వీకరిస్తుంది. 2019 మున్సిపల్ ఆక్ట్ ప్రకారం ఎన్నికల నిర్వహించబోతున్నారు. 2025 అక్టోబర్ 1 నాటికి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా నమోదు చేసిన ఓటర్ల జాబితాను అనుసరించి.. పురపాలకాలు, నగర పాలకాలలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు.. ఇతర కార్పొరేషన్లు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమయ్యాయి. దీంతో ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక శాఖ పరిధిలో ఉన్న 124 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గానికి ఫిబ్రవరి వరకు గడువు ఉంది. ఖమ్మం, వరంగల్ నగర పాలకాలు, నకిరేకల్, జడ్చర్ల, అచ్చంపేట, సిద్దిపేట, కొత్తూరు వంటి మున్సిపాలిటీలకు ఫిబ్రవరి వరకు పాలకవర్గాలకు గడువు ఉంది.పంచాయతీ ఎన్నికల మాదిరిగానే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా సత్తా చూపించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందువల్లే ఆయా పురపాలకాల పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేసింది. కీలకమైన నాయకులను పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నాలను మొదలుపెట్టింది. మరోవైపు గులాబీ పార్టీ కూడా గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది.. ఇక పంచాయతీ ఎన్నికల్లో కమలం పార్టీ తన స్థాయికి తగ్గట్టుగా ఫలితాలు దుకోలేకపోయినప్పటికీ.. పురపాలకాలలో సత్తా చూపించాలని భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించింది. అయితే ఈసారి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరింత విస్తరించిన నేపథ్యంలో. మెరుగైన ఫలితాలు సాధించాలని బిజెపి నాయకులు భావిస్తున్నారు.



## మళ్లీ మొదటికొచ్చిన హైదరాబాద్ మెట్రో రైల్ టేకోవర్

**జయభేరి, హైదరాబాద్ :**

రేవంత్ రెడ్డి ప్రభుత్వపు అలసత్వం అధికారుల నిర్లక్ష్యం ఎంత దారుణంగా ఉన్నాయో చెప్పేందుకు ఇదొక తాజా ఉదాహరణ. హైదరాబాద్ మెట్రో రైల్‌ను ఎల్ అండ్ టీ నుండి రూ 15,000 కోట్లకు కొనుగోలు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించి నాలుగు నెలలు గడచినా, ఈ వ్యవహారం ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది. తాజాగా ఈ టేకోవర్‌ను దగ్గరుండి జరపడానికి టెండర్ వేసి మరీ ఎంపిక చేసిన ట్రాన్సాక్షన్ అడ్వైజర్ ఐడీబీఐ క్యాపిటల్, సంస్థకు మెట్రో రైల్, లేదా మామూలు రైల్వే టెక్నాలజీని సాంకేతికంగా మదింపు చేసే అనుభవం కానీ సామర్థ్యం కానీ లేవని తెలిసింది. దీంతో తలపట్టుకున్న అధికారులు ఈ అంశాల్లో పూర్వ అనుభవం ఉన్న మరొక కన్సల్టెంట్ కోసం వెతుకులాట మొదలుపెట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎల్&టీ టేకోవర్ చేస్తాం అని నాలుగు నెలల క్రితం బీరాలు పలికినా, నిజానికి ఇప్పుడు కొత్త ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌ను ఎన్నిక చేసే ప్రక్రియనే మరో ఆరునెలలు పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఎల్ & టీ సంస్థ ఎన్నో ఒప్పందాలు కుదుర్చుకుందని, అవన్నీ సరిగ్గా అధ్యయనం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేస్తే, ఆ తరువాత లీగల్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మెట్రో ఉన్నతాధికారులు చెబుతున్నారు. మెట్రోను టెకోవర్ చేయడానికి రూ 15,000 కోట్ల డబ్బు కావాలని. అసలే ఆర్థిక పరిస్థితి సరిగ్గాలేని ఈ సమయంలో అంత డబ్బును సమకూర్చుకోవడం కూడా కష్టమేనని ఆర్థికశాఖ అధికారులు అంటున్నారు. ఎల్ & టీ సంస్థకు లీజుకు ఇచ్చిన 200 ఎకరాల భూమి, షాపింగ్ మాల్స్ అన్నీ తెగనమ్మి మెట్రో రైల్‌ను కొందాం అనే ప్లాన్‌లో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. రెండేళ్లుగా రేవంత్ ప్రభుత్వ నిష్క్రియాపరత్వంతో నూతన మెట్రో రైల్ నిర్మాణ ప్రణాళికలు అన్నీ ఆగిపోవడంతో నగర ప్రజలు ట్రాఫిక్ జాంలతో నరకం చవి చూస్తున్నారు.

# రెడ్డి సంఘం భవనం ఏర్పాటు కొరకు సహాయం చేస్తా..

- చెంగిచెర్ల రెడ్డి సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- రెడ్డి అనేది కులం కాదని అది ఒక బ్రాండ్.. మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్
- అగ్రవర్ణ పేద విద్యార్థులకు జరిగే అన్యాయాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలి.. రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టంగారి మాధవరెడ్డి



జయభేరి, మేడిపల్లి :

మేడ్చల్ జిల్లా గ్రేటర్ హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్లలో రెడ్డి సంఘం క్యాలెండర్ ని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, చెంగిచెర్ల రెడ్డి సంఘం అధ్యక్షులు బండం వెంకటరెడ్డి జనరల్ సెక్రెటరీ పల్లె శేఖర్ రెడ్డి, ట్రెజరర్ చిలుకూరు రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం బంధుమిత్రులతో స్థానిక విద్య జ్యోతి హై స్కూల్ లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి బంధుమిత్రులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ.. రెడ్డి సంఘం ఏర్పాటు చేయడమనేది నాకు సంతోషం కలిగిస్తుందని అన్నారు. వచ్చే సంవత్సరము రెడ్డి సంఘం భవనం ఏర్పాటు కొరకై తాను ఆర్థిక సహాయం చేస్తానని అన్నారు. వచ్చే సంవత్సరం రెడ్డి సంఘం భవనంలోనే రెడ్డి సంగం క్యాలెండర్ ని ఆవిష్కరించాలని సూచించారు. మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వజ్రష్ యాదవ్ మాట్లాడుతూ.. రెడ్డి అనేది కులం కాదని అది ఒక బ్రాండ్ అని అన్నారు. సమాజంలో రెడ్డి అనే వ్యక్తి ఎక్కడున్నా తనతో పాటు పదిమందికి సహాయం చేసి ఎదుటివారి కష్టం తన కష్టంగా భావించే వ్యక్తి రెడ్డి అని అన్నారు. బుట్టంగారి మాధవరెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో అగ్రవర్ణ పేద రెడ్లకు జరుగుతున్న అన్యాయాన్ని రెడ్డి బంధు సోదరులకు వివరిస్తూ భవిష్యత్ తరాలలో అగ్రవర్ణ పేద విద్యార్థులకు జరిగే అన్యాయాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలి అనేది రెడ్డి బంధుమిత్రులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నాయకులు మంద సంజీవరెడ్డి, రవి గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సామల పవన్ రెడ్డి, బింగి జంగయ్య, రసాలవెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుర్రి శివశంకర్, బీజేపీ నాయకులు ఏర్పుల మహేష్, రెడ్డి బంధుమిత్రులు పాల్గొన్నారు.





# ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలు అనేకం

- ప్రైవేట్ ఉపాధ్యాయుల హక్కుల రక్షణకు విద్యా శాఖ కృషి
- మేడిపల్లి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



జయభేరి, మేడిపల్లి :

ప్రైవేట్ ఉపాధ్యాయుల హక్కుల రక్షణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మేడిపల్లి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ లోని నారాయణ ఒలింపియాడ్ స్కూల్ వద్ద జిల్లా స్థాయి టీచర్స్ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మేడిపల్లి బోడుప్పల్ ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ టీచర్ల సమస్యలను గుర్తిస్తుందని, వారికి కూడా హక్కులు ఉన్నాయని వాటి అమలుకు తప్పక ప్రయత్నిస్తున్నామని అన్నారు.

రెండవ శనివారం సెలవు తప్పక ఇవ్వాలని, ఇవ్వని పాఠశాలల అంశం మా దృష్టికి తీసుకువస్తే ఆ స్కూల్స్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యాసంస్థలు అన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలని ఒత్తిడి తెస్తున్నామని చెప్పారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన అనురాగ్ యూనివర్సిటీ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలు అనేకం ఉన్నాయని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. అలాగే టీచింగ్ ఫీల్డ్ చాలా బాధ్యతతో కూడుకున్నదని విద్యార్థులను బాగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. దేశ భవిష్యత్ విద్యారంగం మీదే ఆధారపడి ఉంటుందని ఉపాధ్యాయులు ముఖ్యం కాబట్టి సైంటిఫిక్ గా వ్యవహరించాలని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ఏ. విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్స్ విద్యారంగానికి చేస్తున్న సేవలు చాలా విలువైనది. అందుకే ప్రభుత్వం వీరి సమస్యలు తప్పక పరిష్కరించాలి. ఈఎస్ఐ, పి ఎఫ్, బీమాలు తప్పక ప్రతి పాఠశాల అమలు చేయాలి. ప్రైవేట్ టీచర్స్ కి ప్రభుత్వం ఒక కార్పొరేషన్, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి దానికి ఫండ్స్ కేటాయించాలని, ప్రతి టీచర్ సర్వీస్ ను మొదటి రోజు నుంచి లెక్కకట్టాలి. అలాగే సావిత్రి బాయి స్ఫూర్తితో టీచర్స్ ఐక్యం అయ్యి పోరాడాలని పిలుపునిచ్చారు. సభ అనంతరం ఈ కార్యక్రమానికి సురేందర్ అధ్యక్షత వహించగా, అతిధులుగా TPTLF టీఎల్పీఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్, పి.విజయ్, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యవాణి, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, హైద్రాబాద్ నాయకుడు జావేద్, రాజన్న లు హాజరుకాగా, స్కూల్ ప్రిన్సిఫాల్స్ ప్రవీణ, శిరీష, సుభాషిణి, ఇంద్రారెడ్డి, లావణ్యలు, టీఎల్పీఎల్ఎఫ్ నాయకులు సుధాకర్, రవి, వేముల శ్రీనివాస్, ఇంకా ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ పాల్గొన్నారు.



# యువకుడు అదృశ్యం

జయభేరి, మేడిపల్లి :

మేడిపల్లి పిఎస్ పరిధిలో గల బుద్ధా నగర్ లో నివసించే జోగిని శివ కృష్ణ, తన అన్న అయినా జోగిని సాయి కృష్ణ (24), గత ఆరు సంవత్సరాల నుండి కలిసి నివసిస్తున్నాడు. గత కొన్ని రోజులు నుండి సాయికృష్ణ ఉద్యోగ ప్రయత్నం చేస్తూ ఉన్నాడు. ఎక్కడ ఉద్యోగం దొరకకపోయేసరికి కొంత డిప్రెషన్ లోకి వెళ్ళినాడు. తేదీ 31.12.2025 నాడు మధ్యాహ్నం సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిన సాయి కృష్ణ తిరిగి ఇంటికి రాకపోయేసరికి శివకృష్ణ మేడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినాడు. కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించడం జరిగినది. కావున పై ఫోటోలో వ్యక్తి ఎవరికైనా ఎక్కడైనా కనబడినచో మేడిపల్లి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు.


# కార్యకర్తలకు, నాయకులకు ఎప్పటికీ అండగా ఉంటా..

- బండారి, పన్నాల

జయభేరి, మల్లాపూర్ :



మల్లాపూర్ డివిజన్ ఉప్పల్ శాసనసభ్యులు లక్ష్మా రెడ్డి సమక్షంలో నాయకుల కార్యకర్తల సమావేశం. ఈ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.. 2 పర్యాయాలు విజయవంతంగా ప్రజల మన్ననలు, కార్యకర్తల మద్దతుతో ఎంతగానో సేవలు అందించిన దేవేందర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. డివిజన్ ప్రజలు ఎలాంటి పనులు ఉన్నా వారికి నేను ఎల్లపుడు అందుబాటులో ఉంటా అని లక్ష్మా రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్ లో గల కొన్ని ఏరియాలు శక్తి సాయి నగర్ డివిజన్ లో కలుపడం, 2 భాగాలు అవ్వటం పట్ల ఎలాంటి ఇబ్బంది లేదని కార్యకర్తల కు ఎల్లపుడు అందుబాటులో, అండగా ఉంటానని అన్నారు. డివిజన్ లో పార్టీని సంస్థాగతంగా బలపరుచుకోవాలని, ఇతర పార్టీల విమర్శలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఉప్పల్ శాసనసభ్యులు లక్ష్మా రెడ్డి ప్రజల బాగు కోరే వ్యక్తి కావున ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కార్యకర్తలు, శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.



# కాలనీ వాసుల బాధలు వినండి.. కనండి...

- పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు కడుతున్న అపార్ట్మెంట్, కాలనీ వాసులకు రోడ్లు, డ్రైనేజీల సమస్య పరిష్కరం చేయరా?



జయభేరి, శేరిలింగంపల్లి :

మాకు ఫ్యూచర్ సిటీ వద్దు ఉన్న సిటీ లో మౌలిక సదుపాయాలు అందించండి మహా ప్రభో అని రోడ్ ఎక్కి వేలాది మంది ప్రజలు నిలదీస్తున్నది వినబడుతుందా? అభివృద్ధి అనేది మాటల్లో ఉంది చేతల్లో లేదని ప్రజలు నిలదీస్తున్నారు. వేలాది మంది ప్రజలు తిరుగుతున్న PJR రోడ్డులో కనీస సౌకర్యాలు నెరవేర్చి ,ప్రజల డిమాండ్ కు తలవొగ్గి సమస్యలు పరిష్కరించాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. ఈ రోజు చందానగర్ డివిజన్ దీప్తి శ్రీ నగర్ ,KSR ఎనక్లేవ్ కాలనీ వాసులు, గ్రీన్ ఫీల్డ్స్ మరియు అపర్ణ అపార్ట్మెంట్ వాసులతో కలిసి PJR రోడ్ ను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి MLA గారు మాకు ఫ్యూచర్ సిటీ వద్దు ముందు మాకు రోడ్డు వేయండి అని, వేలాది మంది అపార్ట్మెంట్ వాసులు, కాలనీ వాసులు ఎన్నడూ లేని విధంగా తల్లులు, పిల్లలు, వృద్ధులు అందరూ కలిసి మౌలిక సదుపాయాల కోసం రోడ్ ఎక్కిన విషయం మీకు కనుబడుట లేదా?అని,పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు కడుతున్న దీప్తి శ్రీ నగర్, KSR ఎనక్లేవ్, అపర్ణ, PJR రోడ్ లో నివసించే అపార్ట్మెంట్, కాలనీ వాసులకు రోడ్లు, డ్రైనేజీల సమస్య పరిష్కరం చేయరా? కనీస మౌలిక సదుపాయాలు అందించండి అని రోడ్ ఎక్కి వేలాది మంది నిలదిస్తున్నది మీ దృష్టి కి రాలేదా? అభివృద్ధి అనేది కేవలం మాటల్లోనే ఉంది చేతల్లో లేదని ప్రజలు నిలదీస్తున్నారు వేలాది మంది తిరుగుతున్న PJR రోడ్డులో కనీస సౌకర్యాలు అందించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎం.డి సలీం, చందర్ రావు, గౌస్, శ్రీనివాస్(బాబ్ల్యా) J.V.రావు, గణేష్ రెడ్డి, శోభ, చక్రవర్తి, రాజు, గంగాధర్, నగేష్ రెడ్డి, ఉపేందర్, వంశీ, శ్రీకాంత్, దుర్గ ప్రసాద్, శ్రీనివాస్, సునీత, శభనా, బాబా, అనంత రెడ్డి, మానస తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్‌లో శ్రీ గాయత్రి విశ్వకర్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వ కర్మ సంఘ రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, రాసాల వెంకటేష్ యాదవ్,సామల పవన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశ్వకర్మ కులస్తులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి నైపుణ్యం, శ్రమ దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. విశ్వకర్మల సంక్షేమం, విద్య, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే సంఘాల ద్వారా విశ్వకర్మల హక్కులు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నూతన సంవత్సరంలో విశ్వకర్మ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి విశ్వకర్మ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.



# బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక భరోసా

- స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం
- అండగా ఉంటూ.. ఆర్థిక చేయూతనిస్తూ...

జయభేరి, శాలిగౌరారం, జనవరి 04 :

స్నేహమంటే బ్రతికుండగా చటపటలేసుకొని తిరగడం కాదు స్నేహితులు మరణించిన తర్వాత కూడా తన కుటుంబానికి అండగా ఉండడం.. శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన వారంతా ఒకే బడిలో చదివారు.ఏళ్ళుగా స్నేహం చేస్తున్నారు. వృత్తిరిత్యా వేరు ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నారు.ఈ క్రమంలో అకస్మాత్తుగా తమ స్నేహితుడు మృతి చెందాడు.ఆప్త మిత్రుణ్ని కోల్పోవడంతో ఆ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. వివరాల్లోకి వెళితే శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన ఈనాడు దినపత్రిక గ్రామీణ విలేకరి తాళ్లూరి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతోంది.విషయం తెలుసుకున్న 199495 లో పదవ తరగతి పూర్తి చేసిన స్నేహితులు డబ్బులు జమ చేసుకుని రూ 53 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. గతంలో అనారోగ్యం గురైనప్పుడు వైద్య ఖర్చులు కింద 22 వేలు ఇచ్చారు. గ్రామంలో ఇలా వారు చేస్తున్న సహాయానికి గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు టి.నర్సింహ మూర్తి, బొడ్డు వెంకన్న, టి.అంజయ్య, జమ్ము వెంకన్న, నారగోని వీరయ్య, తోట సోమయ్య, బట్ట సైదులు, బోన్గరి ధనుంజయ, ఓగోటి శంకర్, సిరందాసు రాజు, రాము, పడాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దృష్టికి ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు



జయభేరి, కాప్రా :

ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఈసీఐఎల్ ఆటో యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ పరిసర ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆటో స్టాండ్‌ల ఏర్పాటు, ట్రాఫిక్ ఇబ్బందుల పరిష్కారం, ప్రయాణికుల సౌకర్యాలు తదితర అంశాలపై చర్చించారు. నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే సన్మానించారు. యూనియన్ నాయకుల అభ్యర్థనలకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఈసీఐఎల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు, కార్యదర్శి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

- ముఖ్య అతిధుల పాల్గొన్న బాల లక్ష్మి, కొత్త కిషోర్ గౌడ్



జయభేరి, మేడిపల్లి :

చెంగిచెర్ల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ సభ్యులు బాల లక్ష్మి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పలువురు రాష్ట్ర గౌడ సంఘం నేతలు, తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నేతలు మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా గౌడ సంఘాలు సమిష్టిగా ఏకమైనప్పుడే మన పదవులు మనకు దక్కుతాయని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ప్రతి గౌడ బిడ్డ జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగి అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, చెంగిచెర్ల గౌడ సంఘం సభ్యులు, గౌడ సంఘం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప శోభయాత్రకు తెలంగాణ వాసులు

- ఏబిఏపి జాతీయ కార్యదర్శి బేతి తిరుమలరావు



జయభేరి, గోదావరి ఖని, జనవరి 4 :

కేరళ రాష్ట్రంలో అయ్యప్ప ఆభరణాల శోభయాత్రకు అలాగాండ్ ట్రస్ట్ ఆధ్వర్యం లో యోగంపెట్ట పురప్పుడు శోభయాత్రను ఈనెల 11 నిర్వహించనున్నారని ఈ కార్యక్రమానికి తెలంగాణకు చెందిన 25 మంది సభ్యులను ఎంపిక చేయడం జరిగిందని అఖిలభారత అయ్యప్ప పరిషత్ (ఏబి ఏపి) జాతీయ కార్యదర్శి భేతి తిరుమలరావు తెలిపారు. శుక్రవారం అలువాలలోని మనుపురం మహాదే వాలయం నుంచి ఊరేగింపుగా ప్రారంభమై ఎరుమేలి, పేటతుళ్ళికి, నాందిగా, అలంగాడ్ యోగం పెట్టాను ఈ నెల 11న కేటాల్ మీదుగా ఎరుమేలికి చేరుకుంటుందన్నారు. ఈ శోభాయాత్రలో తెలంగాణ నుండి 25 మందిని గుర్తించడం శుభసూచకమని తెలిపారు.

# ముగిసిన అధ్యయనోత్సవాలు

జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 04:



తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో శాస్త్రోక్తంగా ముగిశాయి. డిసెంబర్ 30వ తేదీన ప్రారంభమైన అధ్యయనోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఉత్సవాలలో భాగంగా చివరి రోజు శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో నిత్యారాధనల అనంతరం దివ్య ప్రబంధ పారాయణములను పారాయణీకులచే గావించిన అనంతరం స్వామివారిని శ్రీలక్ష్మీనరసింహ స్వామిగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఆలయ తిరువీధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులకు తిరుమంజనం, నవకలశస్నపన మహోత్సవాన్ని ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చకులు, వేద పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అధ్యయనోత్సవాలకు వచ్చిన దివ్య ప్రబంధ పారాయణీకులను ఆలయ అధికారులు సన్మానించారు.

**శ్రీలక్ష్మీనరసింహ స్వామి అలంకార విశిష్టత..**

అధ్యయనోత్సవములలో భాగంగా స్వయంభూ పంచనారసింహ క్షేత్రములో శ్రీనృసింహ అవతారములో స్వామివారి తిరువీధి సేవ నిర్వహించారు. విష్ణు సహస్రనామంలో "నారసింహ వపుః శ్రీమాన్" అని నృసింహస్వామి యొక్క సౌందర్యము, జగద్రాక్షణ తత్పరత, సర్వదేవ సన్నుతి పేర్కొనబడిందని, నరసింహ అను శబ్దమునకు యజ్ఞ నిర్వాహకుడు అని అర్ధమని వివరించారు. యజ్ఞములు అనగా లోకములు, ప్రాణములు, వేదములు సమస్త ప్రకృతి మండలము అని పురాణములు పేర్కొన్నాయని, నృసింహ తత్వమును అన్ని సిద్ధాంతములు, పురాణములు, ఇతిహాసములు, వేదములు పేర్కొనుట గమనించిన సర్వవ్యాపిత్వము నృసింహ తత్వము అని బోధంచడిందని వివరించారు. అధ్యయనోత్సవాలలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి తిరువీధి సేవ దర్శనం ద్వారా సర్వపాప వినాశకరము అవతుందని తెలిపారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మమూర్తి, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఐక్యంగా ఉండి అభివృద్ధి వైపు నడవండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**పండ్ల వ్యాపారుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**

జయభేరి, షాద్ నగర్, జనవరి 04 :

ఐక్యంగా ఉండి అభివృద్ధి వైపు అడుగులు వేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగాల సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పండ్ల వ్యాపారంలో సంఘం సభ్యులకు సూచించారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 2026 సంవత్సరపు పండ్ల వ్యాపారుల సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పండ్ల వ్యాపారులు ఎమ్మెల్యేల గారికి శాలువా పూల మాలలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి చెందాలని పండ్ల వ్యాపారులు ప్రజల ఆరోగ్యాన్ని కాంక్షిస్తారని, ప్రజలకు మేలైన మంచి పండ్లను అందుబాటులో ఉంచి నిజాయితీ నిబద్ధతలతో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ పండ్ల వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులు జంగన్న స్వామి, అధ్యక్షులు వసీం, ప్రధాన కార్యదర్శి రహిమత్ జానీ, ఉపాధ్యక్షులు మీదిపేట రాజశేఖర్, మతీన్, ట్రెజరర్ మహమ్మద్ అష్రఫ్ కార్యదర్శులు మల్లేష్, నుస్రత్ ఖాన్, సభ్యులు రాజు, వజెద్ , భగవాన్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సేవ సమితి యువజన సేవ సమితి వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ

**నూతన సర్పంచులకు సన్మాన కార్యక్రమం**

**పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**



జయభేరి, షాద్ నగర్, జనవరి 04 :

షాద్ నగర్ మున్సిపల్ రెడ్డి భవన్ లో రెడ్డి సేవ సమితి మరియు రెడ్డి యువజన సేవ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే. వారితో పాటు ఈ కార్యక్రమంలో రెడ్డి సేవ సమితి అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, యువజన అధ్యక్షులు మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, కేశంపేట్ మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఫరూక్ నగర్ మాజీ జడ్పీటీసీ పంది వెంకట్రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి, అడ్వకేట్ జగన్ మోహన్ రెడ్డి, పిట్టా శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, గుర్రం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# షాద్‌నగర్ మున్సిపాలిటీలో కాషాయపు జెండా ఎగరవేస్తాం



జయభేరి, షాద్ నగర్, జనవరి 04 :

షాద్‌నగర్ మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని 28 వార్డుల అభ్యర్థుల ఎంపికపై బీజేపీ ముఖ్య సమావేశం పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్‌లోఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపాలిటీ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, యాదాద్రి జిల్లా ఇన్‌చార్జి నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, షాద్‌నగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి అందే బాబయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన అవకాశం కల్పిస్తుందని తెలిపారు. మోదీ నాయకత్వంలో మూడోసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడటంలో కృషి చేసిన కార్యకర్తలను పార్టీ తప్పకుండా గుర్తిస్తుందన్నారు. అందే బాబయ్య మాట్లాడుతూ, ప్రజల్లో బీజేపీకి విశేష ఆదరణ ఉందని, ఈసారి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని తెలిపారు. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 28 వార్డులలో బీజేపీ పూర్తిస్థాయిలో పోటీ చేసి ఘన విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోతిలాల్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



జయభేరి, తుర్కపల్లి, జనవరి 04 :

తుర్కపల్లి మండలం పెద్దతండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, డాక్టర్ భూక్యా మోతిలాల్ నాయక్ మరణించడంతో ఆయన పార్థివ దేహానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రామిరెడ్డి, నాయకులు భాస్కర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు హరినాయక్, సోమ్లా నాయక్, బిచ్చు నాయక్, చంద్యా నాయక్, రాములు నాయక్ పాల్గొన్నారు.



# లక్ష్మీ నరసింహస్వామి వారి ప్రత్యేక పూజలు

**యాదగిరీశుడి సేవలో అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, పివీ శ్రీనివాస్ రావు దంపతులు**

జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 04:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం తెలంగాణ అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనార్థం యాదగిరిగుట్టకు వచ్చిన వారికి అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వారికి అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామి వారి లడ్డు ప్రసాదం, జ్ఞాపికలను అందజేశారు.

# జాతీయ యోగాసనా పోటీలు

**గిరిజన మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు**



జయభేరి, దేవరకొండ :

తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండ విద్యార్థినిలు జాతీయ యోగాసనా పోటీల్లో పాల్గొంటున్నారు

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ యోగాసన మహిళల ఛాంపియన్‌షిప్ 2025-26 నకు గిరిజన మహిళ విద్యార్థినీలు పోటీ పడనున్నారు. దీనిని (SVYASA) డీమ్డ్ టు బీ యూనివర్సిటీ, బెంగళూరు ఆధ్వర్యంలో 2026 జనవరి 5 నుండి 9 వరకు నిర్వహించనున్నారు. ఈ జాతీయ స్థాయి పోటీలు సత్త్వ గ్లోబల్ సిటీ క్యాంపస్, మైసూరు రోడ్, బెంగళూరు (సత్త్వ గ్లోబల్ టెక్ పార్క్) లో జరుగుతాయి. దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల నుంచి మహిళా యోగాసన క్రీడాకారిణులు పాల్గొననున్నారని, ఈ పోటీలకు విద్యార్థినీలు సెలెక్ట్ కావడం ఆనందదాయకమని కళాశాల ప్రిన్సిపల్ Dr. M. హరిప్రియ, పిడి మేడం తెలియజేశారు.

# కొంగ రామచంద్రం మృతి బాధాకరం

**50 కేజిల బియ్యం , 5 వేల రూపాయలుఆర్థిక సహాయం**



జయభేరి, చింతపల్లి :

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన కొంగ రామచంద్రం మృతి బాధాకరం అని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారం రామచంద్రం ధశదిన కార్యక్రమం సందర్భంగా 25 కిలోల బియ్యం 5 వేల రూపాయల ఉలుపాల శేఖర్ రెడ్డి,వార్డు మెంబర్ మాధగోని కృష్ణ గౌడ్ 25 కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ,మాదగోని కృష్ణ గౌడ్,రెడ్డి పద్మ పరమేష్,మిత్ర పక్షాల నాయకులు ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్, దాసరి తిరుపతయ్య,మాదగోని మోహన్ గౌడ్, వీరమల్ల వెంకటయ్య, దాసరి మల్లయ్య, వలమోని వెంకటయ్య, సందె దేవయ్య, సందె శంకర్, సందె శ్రీశైలం, సందె అనిల్, రామలింగం, సందె బిక్షమయ్య, రాములు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా విభజన కంటే ముందు దేవరకొండకు జిల్లా హోదా ఇవ్వాలి

**గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురాం నాయక్**

జయభేరి, దేవరకొండ :



రంగారెడ్డి జిల్లాను విభజించి రెండుగా చేయాలంటూ ప్రభుత్వం ఆలోచిస్తున్న నేపథ్యంలో, ముందుగా మారుమూల గిరిజన ప్రాంతమైన దేవరకొండను జిల్లాగా ప్రకటించాలని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురాం నాయక్ డిమాండ్ చేశారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన జిల్లాలను విభజించడంకన్నా, తీవ్ర వెనుకబాటుతనంతో ఉన్న దేవరకొండకు జిల్లా హోదా ఇవ్వడం సామాజిక న్యాయానికి నిదర్శనమవుతుందని ఆయన అన్నారు. దేవరకొండలో నిర్వహించిన పత్రికా సమావేశంలో బాబురాం నాయక్ మాట్లాడుతూ, దేవరకొండ ప్రాంతం చారిత్రకంగా, భౌగోళికంగా, సాంస్కృతికంగా అత్యంత ప్రాధాన్యం కలిగినదైనా, ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు ఇప్పటికీ ఈ ప్రాంతానికి పూర్తిగా చేరలేదని విమర్శించారు. పద్మరాజుల పాలనలో దేవరకొండ ఖిల్లా పరిపాలనా, సైనిక కేంద్రంగా ఉన్నదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిహ్నంలో ఉన్న పూర్ణకుంభం కూడా దేవరకొండ ఖిల్లా నుంచే తీసుకెళ్ల బడిందని చారిత్రక వాస్తవాలను గుర్తు చేశారు. దేవరకొండ మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్న సమస్యలను ఆయన ప్రస్తావిస్తూ ఉన్నత విద్యా సంస్థల లేమి, ప్రభుత్వ వైద్య సదుపాయాల బలహీనత, ఆడపిల్లల విద్య మరియు భద్రత సమస్యలు, గిరిజన గ్రామాల్లో త్రాగునీరు, రవాణా, ఉపాధి, నివాస వసతుల కొరత తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా స్థాయి కార్యాలయాలు లేకపోవడం వల్ల ప్రజలు చిన్న పనులకైనా దూర పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ప్రస్తుతం దేవరకొండ నుంచి జిల్లా కేంద్రం నల్లగొండకు వెళ్లాలంటే సుమారు 160 కిలోమీటర్లు, డిండి మండలం ప్రజలు సుమారు 130 కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందని బాబురాం నాయక్ వివరించారు. ఈ విస్తారమైన దూరాల మధ్య ప్రజలకు సహాయపడే ఉప పరిపాలనా కేంద్రాలు లేకపోవడం వల్ల సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఇప్పటికే హైదరాబాద్ సమీపంలో ఉండి అన్ని విధాలుగా అభివృద్ధి చెందింది. అలాంటి జిల్లాను విభజించే ముందు, వెనుకబడిన దేవరకొండను జిల్లాగా ప్రకటించడం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయానికి పెద్ద అడుగు వేయాలి అని ఆయన కోరారు. తమ డిమాండ్‌ను న్యాయబద్ధంగా, రాజ్యాంగపరంగా సాధించుకుంటామని, త్వరలో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పెద్దలు, జాతీయ రాజకీయ పార్టీలకు అధికారిక ప్రతినిధి పత్రం సమర్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించే వరకు దేవరకొండ జిల్లా సాధన ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# విశాలాంధ్ర రిపోర్టర్ ఇలియాజ్‌కు ఉత్తమ డైరీ అవార్డు

**టీయూ డబ్ల్యూజే (ఐజేయూ) షాద్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

జయభేరి, షాద్ నగర్, జనవరి 04 :



షాద్‌నగర్ పట్టణానికి చెందిన విశాలాంధ్ర తెలుగు దినపత్రిక రిపోర్టర్ ఇలియాజ్ కి ఉత్తమ డైరీ అవార్డును టీయూడబ్ల్యూజే(ఐజేయు) షాద్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అందజేశారు. టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర నాయకులు గుడిపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, షాద్‌నగర్ ప్రింట్ మీడియా అధ్యక్షులు బూర్గుల ఫణీంద్ర నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఆదివారం ఉదయం షాద్‌నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో, విశాలాంధ్ర రిపోర్టర్ ఇలియాజ్ గారిని డైరీ అవార్డు, పెన్ను, శాలువా 1116 రూపాయల నగదు బహుమతితో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బూర్గుల ఫణీంద్ర మాట్లాడుతూ, "ప్రజా సమస్యలను నిస్వార్థంగా వెలుగులోకి తెస్తూ నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేసే పాత్రికేయుల కృషికి ఇలాంటి గుర్తింపులు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తాయి అని అన్నారు. ఇలియాజ్ జర్నలిజంలో చూపుతున్న నిబద్ధత ఇతరులకు ఆదర్శం"అని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ పట్టణానికి చెందిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు, రిపోర్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇలియాజ్ గారికి అభినందనలు తెలిపారు. పాత్రికేయుల సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా షాద్‌నగర్ అధ్యక్షులు బూర్గుల ఫణీంద్ర, దన్నారం రమేష్, నిరటి శివకుమార్, అల్వాల దర్శన్ గౌడ్, ఇలియాస్, బన్నె శ్రీకృష్ణ, జగన్, శ్రావణ్ కుమార్ గౌడ్, సమీ, సాబేర్, జర్నలిస్టులు పాల్గొన్నారు. అనంతరం ప్రింట్ మీడియా అధ్యక్షులు బూర్గుల ఫణీంద్రని, విశాలాంధ్ర రిపోర్టర్ ఇలియాస్, శాలువాతో సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.


# ఓటర్ జాబితాల్లో పొరపాట్లు లేకుండా చూడాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

జయభేరి, యాదగిరిగుట్ట :



ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా ఎంతో కీలకమని, ఓటర్ జాబితాలో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు. ఆదివారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీని సందర్శించిన ఆయన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌ను పరిశీలించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డుకు సంబంధించిన ఓటర్ల వివరాలు కీలకమని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఏమైనా మార్పులు చేర్పుల కోసం ఫిర్యాదులు వస్తే వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రజలకు ఎలాంటి అభ్యంతరాలు ,ఫిర్యాదులు ఉంటే వాటిని స్వీకరించేందుకు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌ను ఆయన పరిశీలించారు. వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని, అన్నింటిని ముందస్తుగా సమకూర్చుకోవాలని సూచించారు. ఆయన వెంట యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆధునిక భారతదే

అందరూ సమానంగా బ్రతకాలనీ అనునిత్యం తపించిన సామజిక విప్లవ మాతృ మూర్తి సావిత్రి భాయి పూలే. నేటి సమాజంలో సావిత్రి భాయి ప్రాముఖ్యత చాల గొప్పది. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నంగావ్లో సావిత్రి భాయి జన్మించారు. 1847 నాటికి భర్తతో కలిసి బాలికల కోసం పుణేలో మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు. ఈ పాఠశాల నడపడటం కొందరికి నచ్చకపోవడంతో ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పాల్పడ్డారు. పాఠశాలకు వెళ్లే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్ళువిసరడం,అసభ్య పదజాలం వాడటం వంటివి చేసారు. అయిన కూడా ఎక్కడ భయపడకుండా తాను అనుకున్న పనిని చేయడానికి ఎంతో సాహసం చేసారు. ఎక్కడ వెనకడుగు వేయకుండా బాలికల చదువు కోసం, విద్యాభివృద్ధికోసం పని చేసారు. 1852 లో మహిళా సేవా మండల్ పేరుతో మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్షత అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారు. అనాథ బాలలు, బాలికలు అందరూ తమ పిల్లలే అని భావించారు. 1874లో ఒక వితంతువు బిడ్డని పూలే దంపతులు దత్త పుత్రుడిగా స్వీకరించారు.ఆ బిడ్డకు యశ్వంత్ అని పేరు పెట్టి పెద్దవాడిని చేసి డాక్టరు చేసారు. 1873 లో "సత్య శోధక్ సమాజ్ మహిళా విభాగం" పేరుతో కులాంతర వివాహాలు అనేకం జరిపించారు. తన భర్తతో పాటు తాను అనేక అవమానాలు, కష్టాలు అవమానాలు ఎదుర్కొన్నారు.తన వ్యక్తిగత జీవితాన్ని బాలికల చదువు కోసం, సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం త్యాగం చేసారు. అనాథ స్త్రీలకు, పిల్లలకు, శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు




చేసారు.1890 లో భర్త జ్యోతి రావు పూలే మరణిస్తే తానే అంత్యక్రియలు చేసారు.

1896, 97 సంవత్సరంలో సంభవించిన తీవ్ర కరువు ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేసేసాయి. ఇటువంటి పరిస్థితుల్లో పేదలకు జోలె పట్టి కరువు ప్రాంతాలకు విరాళాలు సేకరించి అందించారు. ప్లేగు వ్యాధి సోకినటువంటి పేదలకు దగ్గరుండి సేవలు అందించారు. వారి కోసం వైద్య శిబిరాలు నిర్వహించారు.వేల మందికి భోజనాలు పెట్టారు.1897 మర్చి 10 న ఒక పిల్లవాడికి సేవ చెస్తూ ఉండగా ఆమెకి ఆ వ్యాధి సోకి మరణించడం జరిగింది. సావిత్రి భాయి పూలే గొప్ప కవి, రచయిత్రి, త్యాగం, సేవ, నిబద్ధత, కలిగిన మహిళ ఆధునిక భారత దేశ చరిత్రలో ధ్రువతారల వెలుగొందుతూనే ఉంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చిన్న, ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు అరవింద్ ,క్రిష్ణ, సాయి, రాజు, శృతి,జ్యోతి,ప్రమీల,సుజాత,వెంకట్,రాము, తదితరులు పాల్గొన్నారు.



కొంగ రామచంద్రం మృతి బాధాకరం
50 కేజిల బియ్యం, 5 వేల రూపాయలుఆర్థిక సహాయం
ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, తీదేడు గ్రామ సర్పంచ్
చింతపల్లి :
చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన కొంగ రామచంద్రం మృతి బాధాకరం అని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారం రామచంద్రం ధశదిన కార్యక్రమం సందర్భంగా 25 కిలోల బియ్యం 5 వేల రూపాయల ఉలుపాల శేఖర్ రెడ్డి,వార్డు మెంబర్ మాధగోని కృష్ణగౌడ్ 25 కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ,మాదగోని కృష్ణ గౌడ్,రెడ్డి పద్మ పరమేష్,మిత్ర పక్షాల నాయకులు ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్, దాసరి తిరుపతయ్య,మాదగోని మోహాన్ గౌడ్, వీరమల్ల వెంకటయ్య, దాసరి మల్లయ్య, వలమోని వెంకటయ్య, సందె దేవయ్య, సందె శంకర్, సందె శ్రీశైలం, సందె అనిల్, రామలింగం, సందె బిక్షమయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



# త్సాహంగా నిలుస్తాయి

ఓటర్ జాబితాల్లో పొరపాట్లు లేకుండా చూడాలి
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు
యాదగిరిగుట్ట, జనవరి 04:

ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా ఎంతో కీలకమని, ఓటర్ జాబితాలో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు. ఆదివారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీని సందర్శించిన ఆయన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌ను పరిశీలించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డుకు సంబంధించిన ఓటర్ల వివరాలు కీలకమని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఏమైనా మార్పులు చేర్పుల కోసం ఫిర్యాదులు వస్తే వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రజలకు ఎలాంటి అభ్యంతరాలు,ఫిర్యాదులు ఉంటే వాటిని స్వీకరించేందుకు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌ను ఆయన పరిశీలించారు. వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను



ప్రతి రోజు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని, అన్నింటిని ముందస్తుగా సమకూర్చుకోవాలని సూచించారు. ఆయన వెంట యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ఆ వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని.. ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో వెదజిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాశెట్టి ప్రభాకర్ గుప్తా, వార్డు మెంబర్ శ్రీకళ, పుల్లా కుమార్ గుప్తా, కె వీరేష్ గుప్తా, నరేష్ గుప్తా, దారం రమేష్ గుప్తా, ఎన్ శ్రీనివాస్ గుప్తా, ఎం సంతోష్ కుమార్ గుప్తా, కే ప్రవీణ్ కుమార్ గుప్తా, కే వెంకటేష్ గుప్తా, పి సుమంత్ కుమార్ గుప్తా, ఎం లక్ష్మణ్ గుప్తా, మరియు ఆర్యవైశ్య సంఘం పాపిరెడ్డి కాలనీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ముందడుగు

- ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నిధుల కేటాయింపు
- సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం

జయభేరి, ములుగు :

ప్రజల సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలులో ముందుండే తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అభిమానులు, జర్నలిస్టులు సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం రూ. 35 లక్షల నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతగా శనివారం ఏటూరునాగారం మండలకేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం వద్ద పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు.జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రెస్ క్లబ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీతక్క గారు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పలువురు కొనియాడారు ప్రెస్ క్లబ్ ద్వారా జర్నలిస్టులకు మెరుగైన వసతులు, వృత్తి పరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.







# ఢ్ల మంజూరు



ర్తవుతుందన్నారు. మరో మూడువిడతలుగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించి అసంపూర్తిగా వదిలేసి, ఆర్థిక సాయం అందించని ఇండ్లకు తమ ప్రభుత్వం 204 కోట్ల రూపాయిలను విడుదల చేసిందని, రాష్ట్రంలోని 133 కాలనీల్లో 36వేల ఇండ్లు మొండిగోడలతో మిగిలిపోయాయని, మౌళిక సదుపాయాలకు నోచుకోలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి సూచనల మేరకు744 కోట్ల రూపాయిలతో పౌర సదుపాయాలు కల్పించామని తెలిపారు. కొన్ని 2బిహెచ్‌కే ఇండ్లను నిర్మించి ఎవరికీ కేటాయించలేదని, అసంపూర్తి ఇండ్ల కోసం 455 కోట్ల రూపాయిలు మంజూరు చేశామని వీటిని కూడా అర్హులకు అందజేస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలోని పెద్దమనిషి హామీ ఇచ్చి వదిలేసిన వాసాలమర్రిలో కూడా తామే ఇండ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి సభకు తెలిపారు.

2బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి అర్హులకు పార్టీప్రమేయం లేకుండా మంజూరు చేస్తామని అసంపూర్తి ఇండ్ల పూర్తి కోసం నిధుల మంజూరుకు ఇప్పటికే క్యాబినెట్ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుందని, అర్బన్ పాలసీ మేరకు త్వరలో లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు.

2014లో రాష్ట్రంలో 3లక్షల రూపాయిల ఖర్చు కాగల ఇండ్లను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసి నిధులు విడుదల చేయలేదని. అదేవిధంగా సుమారు 12 వేల ఇండ్లను పునాదుల స్థాయిలోనే వదిలేసినందున వీటిపై నిర్ణయం తీసుకోవాల్సిఉందని తెలిపారు. ఈ పథకం కింద లబ్దిదారులకు అప్పటివరకు జరిగిన చెల్లింపులు మినహా మిగిలిన మొత్తాన్ని ఇస్తామని, అర్హులను గుర్తించి నిజమైన పేదలకు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన 2బిహెచ్‌కే ఇండ్ల నిర్మాణం, మౌళిక సదుపాయాల కల్పన, ప్రజాప్రతినిధుల సూచనల అమలు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిహెచ్ఎంసీ పరిధిలో గృహనిర్మాణానికి స్థలాలను గుర్తించి మంజూరు చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లాల పరిధిలో ఇండ్ల సమస్యలపై ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఎల్1, ఎల్2, ఎల్3 వారీగా గుర్తిస్తామని, రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మందిని గుర్తించామని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో సిద్దంగా లభ్యమయ్యే స్థలాలను గుర్తిస్తే వాటిని నిరుపేదలకు ఇండ్ల స్థలాలుగా మంజూరు చేస్తామని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో 400, 600 చదరపు అడుగుల పరిమితికి మించి ఇండ్లు నిర్మించుకున్నవారికి మినహాయింపు ఇస్తామని, గిరిజన ప్రాంతాల్లో అటవీశాఖతో సమస్యలు రాకుండా స్థలాల మంజూరు, ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. సింగరేణి ప్రాంతంలో ఇండ్ల పట్టాల పెండింగ్ సమస్యను కూడా క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఒడుదుడుకులు ఉన్నాసరే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.

